ChimataMusic.com
Patha Patala Parnasala

# నువ్వూ నేనూ నడిచింది.. ఒకే బాట.. ఒకే బాట

చిత్రం: డబ్బుకు లోకం దాసోహం (1973)

పాడినవారు: ఘంటసాల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

నువ్వూ నేనూ నడిచింది.. ఒకే బాట.. ఒకే బాట

నువ్వూ నేనూ పలికింది.. ఒకే మాట.. ఒకే మాట

ఆ బాట రెండుగా చీలిపోయెనా.. ఆ మాట నేటితో తీరిపోయెనా

ఆ బాట రెండుగా చీలిపోయెనా.. ఆ మాట నేటితో తీరిపోయెనా

ChimataMusic.com

నువ్వూ నేనూ నడిచింది.. ఒకే బాట.. ఒకే బాట

Patha Patala Parnasala

చరణం 1:

మంచు పొగలు ముసిరితే సూర్యోదయమాగునా

మనసు పొరలు కమ్మితే అసలు నిజం దాగునా

మంచు పొగలు ముసిరితే సూర్యోదయమాగునా

మనసు పొరలు కమ్మితే అసలు నిజం దాగునా

ఆ కిరణాలుదయిస్తే.. ఆ నిజమే బుజువైతే

కమ్ముకున్న తెరలన్నీ కరిగిపోక ఆగునా.. కరిగిపోక ఆగునా

చరణం 2:

మచ్చలేని చెలికాడొకడున్నాడని.. అతని మమతలన్ని నీపైనే ఉన్నాయని
మచ్చలేని చెలికాడొకడున్నాడని.. అతని మమతలన్ని నీపైనే ఉన్నాయని

నీ నరాల తీగలపై నిజమేదో పలుకునులే
నీ నరాల తీగలపై నిజమేదో పలుకునులే

నీ మనసు అద్దంలో నా బొమ్మ నిలుచునులే.. నా బొమ్మే నిలుచునులే

నువ్వూ నేనూ నడిచింది.. ఒకే బాట.. ఒకే బాట
నువ్వూ నేనూ పలికింది.. ఒకే మాట.. ఒకే మాట

ChimataMusic.com
Patha Patala Parnasala